రాగం :
తాళం :

రచన : డా॥ చిల్లర భవానీదేవి
సంగీతం :
గానం :

# 100. పోదాం పదండి షిరిడికి

ప॥ పోదాం పదండి షిరిడికి - బాబా సర్వం అందరికి

ప్రేమారామం శాంతికి నిలయం - సర్వజగతికది సేవాధామం ॥పోదాం॥

చ॥1 గోదావరినది చిత్తములోన - తరంగనాదం సాయిచరిత్రం

షిరిడిలో ప్రతి అణువు అణువున - ప్రతిధ్వనించును సాయిగాత్రం ॥పోదాం॥

చ॥2 కొండలు దాటి కోనలు దాటి - కోరిన వేలుపు కొలువున చేరి

కోటి కోటి కల్పాల తాపములు - కరిగి సురిగి కన్నీరై జారగ ॥పోదాం॥

చ॥3 ఆ పాదమ్ముల అమృతత్వమున - ప్రభవించెను పావన స్వర్వాహిని

ఆ హస్తముల అభయముద్రలో - జీవనమే ఉన్నత హిమగిరి ॥పోదాం॥